## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు



RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు, మండల, నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number : 9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 61 ఎడిటర్ :పెనుగొండ సతీష్ మంగళవారం 7 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00




### సుప్రీంకోర్టులో
# తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

- బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత
- హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం
- సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 : సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరపు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వ నందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది.

2 లో

# సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం

- 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 : సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక



ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

2 లో

# సుప్రీం తీర్పు శుభ పరిణామం

- 42శాతం రిజర్వేషన్లకు ధోకా లేదు
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 6 : బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందిస్తూ... సుప్రీం తీర్పు శుభ పరిణామ మన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని తెలిపారు. 8వ తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని వర్గాలు సహకరించాలని మహేష్ గౌడ్ కోరారు.

2 లో


# శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం

- మీరు పనులు వదిలి వెళితే మేం చేస్తున్నాం
- బకాయిలు పెట్టిన డబ్బులు చెల్లిస్తున్నాం
- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 6 : మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మిస్టర్ హరీష్ రావు.. మీలాగా మాటలు కాదు, చేతల ప్రభుత్వం మాది అని విమర్శించారు. విద్యా, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత

2 లో





### పరిశ్రమలు పెట్టే వారికి
# అన్నిరకాల మద్దతు

- హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం
- రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం
- సిఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 6 : తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. రూ.9 వేల కోట్లతో ఎలాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు. ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు.

2 లో

# రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు... కటింగ్ మాస్టర్

- రిబ్బన్ కట్ చేయడం లేదంటే... పథకాలు కట్ చేయడం
- మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఎలా తరలిస్తారు
- సిఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 6 : రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సిఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం



రేవంత్.. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరంకి నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నాడని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళ్తున్నారా? అని మండిపడ్డారు. తలకిందులుగా

2 లో

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

- 14న కౌంటింగ్... అదేరోజు ఫలితం ప్రకటన

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేస్తున్నట్లు పేర్కొంది. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ తదితర రాష్ట్రాల్లో పలు అసెంబ్లీ ఉప ఎన్నికలను నిర్వహించను న్నారు. ఈ నెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది.

2 లో

# మోగిన బీహార్ ఎన్నికల నగారా

- రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ
- నవంబర్ 6,11 తేదీల్లో ఎన్నికలు
- నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు
- 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు
- ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు
- ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు
- అందులో 3.92 కోట్ల పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు
- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం




(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 : బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6,నవంబర్ 11న పోలింగ్ జరగనుంది.నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారంఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్ లో మొత్తం 243

2 లో

# సుప్రీం కోర్టులో అనూహ్య ఘటన

- చీఫ్ జస్టిస్‌పై న్యాయవాది దాడికి యత్నం

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 : దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ న్యాయవాది యత్నించాడు. ఈ ఊహించని పరిణామంతో అక్కడున్నవారంతా కలవరపాటుకు గురయ్యారు.

2 లో

# జస్టిస్ గవాయ్‌పై దాడి యత్నం

- దేశ చరిత్రలో ఇదో చీకటి రోజు
- ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్ 6 : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ ట్వీట్ చేశారు. దేశ న్యాయవ్యవస్థలోని అత్యున్నత అధికారిపై దాడి చేసి బెదిరించడానికి జరిగిన దుర్మార్గపు ప్రయత్నాన్ని తాను మాటల్లో ఖండించలేనని చెప్పారు. ఇది మన దేశ చరిత్రలో చీకటి రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు.



2 లో

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు

- నేడు అభ్యర్థిని ఖరారు చేసేందుకు నేతల భేటీ



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 6 : భాజపా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ మంగళవారం సమావేశం కానుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని ఈ సమావేశంలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజవర్గం నుంచి సమాచారం సేకరించారు. ముగ్గురు పేర్లతో కూడిన జాబితాను అధిష్ఠానానికి పంపించనుంది. బుధవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేసులో జూటూరు కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, లంకల దీపక్ రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేసి మూడో స్థానానికే పరిమితమయ్యారు.

2 లో








# పరిశ్రమలు పెట్టే వారికి అన్నరకాల మద్దతు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలి లిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలి లిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది.

కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి. హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.




# శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

నిస్తున్నాం అని, శంకుస్థాపన స్థాయిలో వదిలి వెళ్లిపోయిన హాస్పిటల్స్ ఈ 21 నెలల్లో వేగంగా నిర్మిస్తున్నాం అని అన్నారు. మీ ప్రభుత్వం 40 వేల కోట్ల బకాయి పెట్టిపోతే.. తాము చెల్లిస్తున్నాం అని మండిపడ్డారు. నిత్యం మా ఆర్అండ్‌బీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నాను అని, రేయింబవళ్లు పనులు వేగంగా జరుగుతున్నాయని కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. సనత్‌నగర్ టిమ్స్ అక్టోబర్ 31కి ప్రారంభిస్తామని ఇప్పటికే చెప్పాం. అల్వాల్ హాస్పిటల్ వద్ద 1000 మంది ఒకే షిఫ్టులో పని చేస్తున్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తాం. ఎల్బీనగర్ వచ్చే జూన్ నాటికి అందుబాటులోకి తెస్తాం. నిమ్స్ హాస్పిటల్ 2 వేల కోట్లతో నిర్మిస్తున్నాం, వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. వరంగల్ హాస్పిటల్ ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తెస్తాం. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి రాజకీయం కోసం పొలిటికల్ విజిట్స్ చేశారు. ప్రజల మేలు కోసం మేము చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం' అని హరీష్ రావును ఉద్దేశించి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నూతన భవనంను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 'సుమారు 8 కోట్ల వ్యయంతో కార్పోరేట్ స్థాయి హంగులతో ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నిర్మించాం. త్వరలో డిజిటల్ క్లాస్‌తో పాటు ఏసీ రూంలు ఏర్పాటు చేయనున్నాం. ఈ పాఠశాల తెలుగు రాష్ట్రాల్లో కెల్లా బెస్ట్ మోడల్ స్కూల్‌గా నిలవనుంది. విద్యకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచంతో పోటీ పడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు, మా క్యాబినెట్ అంతా కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించాం. 20 వేల కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో ఈ అధునాతన రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నాం. నల్గొండలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్లాబ్ లెవల్ వరకు వచ్చింది. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలను ఇంత చక్కగా నిర్మించేందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా కలెక్టర్ హరి చందన, ఆర్ అండ్ బీ అధికారులు, నిర్మాణ సంస్థకు నా శుభాకాంక్షలు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నా శుభాశీస్సులు' అని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

మొదటిపేజీ తరువాయి

నామినేషన్లకు ఈనెల 21 వరకు గడువు విధించనున్నట్లు సమా చారం. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. బీహార్‌తో పాటే నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టను న్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల: అక్టోబర్ 13, నామినేషన్లకు తుది గడువు: అక్టోబర్ 21, నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 22, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబర్ 24 పోలింగ్ తేదీ: నవంబర్ 11, ఓట్ల లెక్కింపు నవంబర్ 14న ఉంటుంది.

# జస్టిస్ గవాయ్‌పై దాడి యత్నం

మొదటిపేజీ తరువాయి

ఇటువంటి పిరికి దాడులకు తాను భయపడబోనని ధైర్యంగా ప్రకటించిన ధైర్యవంతుడైన ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ కి దేశ పౌరులతో కలిసి తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు రాసుకొచ్చారు..సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ లాయర్ యత్నించాడు. కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయ్.. ఇలాంటి ఘటనలు తనను ప్రభావితం చేయలేవని, తాను చలించడం లేదని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని వ్యాఖ్యానించారు. అనంతరం కోర్టులో ఉన్న లాయర్లను తమ వాదనలు కొనసాగించమని జస్టిస్ గవాయ్ కోరారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

మొదటిపేజీ తరువాయి

అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది.

# మోగిన బీహార్ ఎన్నికల నగారా




మొదటిపేజీ తరువాయి

శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే పక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల పక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని కూడా సీఈసీ తెలిపింది. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా.. ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చని సూచించింది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని,ఈసారి ఎన్నికల పక్రియ మరింత సులభతరం చేస్తున్నామని సీఈసీ వెల్లడించింది. బిహార్ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేసింది. బీహార్ మొదటి విడత ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 10న వస్తుంది. నామినేషన్ల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 17. నామినేషన్ ఉపసంహరణ గడువు అక్టోబర్ 20తో ముగుస్తుంది. నవంబర్ 6 తేదీన మొదటి విడత ఎన్నికలు జరుగుతాయి. ఇక, రెండో విడత ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 13న విడుదల చేస్తారు. నామినేషన్ల దరఖాస్తుకు అక్టోబర్ 20 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 23 వరకూ అవకాశం ఉంటుంది. తుది దశ ఎన్నికల పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. నవంబర్14న కౌంటింగ్ చేపట్టి అదేరోజు ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారు. వృద్దులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎలాంటి ఫిర్యాదుకైనా 1950 నెంబర్‌కు ఫోన్ చేసే అవకాశం ఉంటుందని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 సంస్కరణలు తీసుకొస్తున్నామని కూడా చెప్పింది. ఈ సంస్కరణలను భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా అమలుచేస్తామంది. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 14 లక్షల మంది కొత్త ఓటర్లని సీఈసీ చెప్పింది. ఇక నుంచి ఇ÷ఎంలపై అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయని ఎన్నికల సంథం తెలిపింది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

# సుప్రీంతీర్పు శుభపరిణామం

మొదటిపేజీ తరువాయి

సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగాల మహేష్ అన్నారు. బీసీ బిడ్డలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇస్తే కొందరు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధిగా ఉందన్నారు. బీజేపీ బీఆర్ఎస్‌లు చేస్తున్న కుట్రలను బీసీలు అర్థం చేసుకోవాలని అన్నారు.

# రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు... కటింగ్ మాస్టర్

మొదటిపేజీ తరువాయి

తప్పుస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు, పూరా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుంది. రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తుంది. పోలీసులు మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్కులో రాసుకుంటాం. మా ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతాం. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చాం' అని హరీష్ రావు చెప్పారు. 'సంగారెడ్డి జిల్లాలో లక్షా 20 ఎకరాల సాగు కోసం సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు తెచ్చాడు కేసీఆర్. త్వరలో సంగమేశ్వర బసవెశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అని జనాలు కోరుకుంటున్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం

మొదటిపేజీ తరువాయి

సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం అభిషేక్ మనుసింఘ్వి వాదనలు గట్టిగా వినిపించారన్నారు. అంతకు ముందు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల కల్పనకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందని తమకు నమ్మకం ఉందని చెప్పారు. ఇందిరా సహానీ కేసు తీర్పు ఆధారంగా తెలంగాణలో రిజర్వేషన్లు కల్పించవచ్చన్నారు. సిపెక్ సర్వే ద్వారా సమగ్రమైన జన గణన వివరాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వెల్లడించారు. రిజర్వేషన్ల కల్పన కోసం హైకోర్టు, సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాగా.. బీసీ రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టులో జరిగే వాదనలు సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి కోర్టుకు హాజరయ్యారు. సుప్రీం తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట వ్యాప్తంగా ఇంటికి ఇంటికి సర్వే నిర్వహించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సబ్ కమిటీ ద్వారా సమీక్షించి క్యాబినెట్ అనుమతి తీసుకొని దాన్ని అసెంబ్లీలో పెట్టి అన్ని రాజకీయాల పార్టీల ఏకగ్రీవ నిర్ణయంతో చట్టాన్ని గవర్నర్‌కు పంపించామని తెలిపారు. గవర్నర్ రాష్ట్రపతికి పంపించారన్నారు. అయితే దీనిపై కొంతమంది వ్యక్తులు కోర్టుకు వెళ్తున్నారని మండిపడ్డారు. రాష్ట హైకోర్టులో వాదనలు జరిగాయని.. ఎన్నికల నోటిఫికేషన్‌కు వెళ్లొచ్చని చెప్పారని మంత్రి వెల్లడించారు. హైకోర్టులో ఈకేసుపై 8వ తేదీ విచారణ జరగాల్సి ఉందని.. ఈ లోపే వారు సుప్రీంకోర్టుకు వచ్చారన్నారు. న్యాయబద్ధంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఢిల్లీ వచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంలో కేసు ఉన్నందున ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి నిన్న రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని పిటిషన్ వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనకు ఉప ఎన్నిక టికెట్ దక్కుతుందా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆయనకు టికెట్ ఇవ్వని పక్షంలో జూటూరు కీర్తి రెడ్డికి టికెట్ దక్కే అవకాశముందని సమాచారం. కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సన్నిహితంగా ఉన్న లంకల దీపక్ రెడ్డి, జూటూరు కీర్తిరెడ్డిలో ఒకరు జూబ్లీహిల్స్ ఉపపోరులో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత పార్లమెంట్ ఎన్నికల్లో ఓవైసీపై పోటీ చేసి ఓడిపోయిన మాధవి కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇకపోతే అభ్యర్థి ఎంపికతో పాటు, గెలిపించుకోవడం బిజెపికి ముఖ్యంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రాంచంద్రరావుకు సవాల్‌గా మారనుంది. త్రీమెన్ కమిటీ తీసుకునే నిర్ణయం ఆధారంగా ఎంపిక జరుగనుంది.

# జూబ్లీహిల్ టిక్కెట్ బిసికే దక్కుతుంది

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గణెళిష్ గెలిచారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తోందని పొన్నం ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి పదేళ్లుగా దూరమైందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు సానుభూతి పేరిట మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని రోడ్డు మీద పడేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. షెడ్యూల్ కూడా రావడంతో అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలోకి వెళతామన్నారు. ఇదిలావుంటే 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో సోమవారం విచారణ జరిగింది. తెలంగాణ తరఫున సింఘ్వీ, దవే వాదనలు వినిపించారు. ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి ఆదివారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఇవాళ విచారణ చేపట్టిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది

# జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడి కార్డులు పంపిణీ

మొదటిపేజీ తరువాయి

బహిరంగంగా ఓటర్ కార్డులను పంచుతుంటే ఎన్నికల కమిషన్, కమిషనర్లు ఎందుకు మాట్లాడటం లేదని ఎంపీ రఘునందన్ నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులను పంచుతున్న నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా పోటీకి ఎలా అర్హుడు అవుతాడని రఘునందన్ మండిపడ్డారు. నవీన్ యాదవ్‌కు ఓటర్ ఐడీ కార్డులు ఎవరిచ్చారు, ఎన్నికల కమిషనర్ ఇచ్చారా..? ఎన్నికల కమిషన్ ఇచ్చిందా..?' అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఓట్లపై గగ్గోలు పెడుతున్న మేధావులు ఇలాంటి వాటి మీదా స్పందించాలని తెలిపారు. చేస్తామంటే ఓట్ల చోరీ అంటున్నారని, ఇది ఐడీ కార్డుల చోరీనా..? అని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో ఓటర్ ఐడీ కార్డులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడీ కార్డుల పంపిణీపై వెంటనే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

## సుప్రీం కోర్టులో అనూహ్య ఘటన

సుప్రీంకోర్టులో కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. ఈ ఘటనపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. అనంతరం తన విచారణను కొనసాగించారు. ఘటనకు కారణమైన న్యాయవాదిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.



# న్యాయవాదులపై దాడిని నిరసిస్తూ ఖనిలో న్యాయవాదుల ధర్నా ర్యాలీ

గోదావరిఖని (ఆకాంక్ష) : గోదావరిఖనికి చెందిన న్యాయవాది గుళ్ళ రమేష్ పై కొంతమంది దాడి చేయటాన్నీ నిరసిస్తూ సోమవారం ఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం న్యాయ వాదులు కోర్టు నుంచి ఖని ప్రధాన చౌరస్తా వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ నిత్యం న్యాయం కోసం పరితపించే న్యాయవాదులపై పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో బీరు సీసాలతో దాడి చేయడం దారుణమన్నారు. రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగి పోతున్నాయని దాడులకు పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ సంయుక్త కార్యదర్శి ముచకుర్తి కుమార్ క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్ ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య సీనియర్ కార్యవర్గ సభ్యులు పంగ శంకర్ కార్యవర్గ సభ్యులు పులిపాక రాజ్ కుమార్ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు బల్మూరి అమరేందర్ రావ్ మేడ చక్రపాణి చందాల శైలజ పెట్టం శ్రీనివాస్ గోశిక ప్రకాష్ కోసన శ్రీనివాస్ వేల్పుల అరుణ్ కుమార్ యాదవ్ అవినాష్ వెంకటేష్ సుజాత రేష్మ తిలక్ తదితరులు న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్**

గోదావరిఖని(ఆకాంక్ష) : దివంగత మహానేత, కేంద్ర మాజీ మంత్రి 'కాకా' వెంకటస్వామి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. వెంకటస్వామి 96వ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని జీఎం ఆఫీస్ టర్నింగ్ వద్ద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే కాకా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అలాగే కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో వెంకటస్వామి కృషి ఎంతో ఉందన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో ఆయన ప్రత్యక్షంగా, పరోక్షంగా కీలక పాత్ర పోషించారని చెప్పారు. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వాన్ని ఒప్పించడంలో తనదైన శైలిలో విశేష కృషి జరిపారని తెలిపారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డిని సైతం ఎదిరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆరాటపడిన వ్యక్తి వెంకటస్వామి అని కొనియాడారు. పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాకా చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలను బాగు చేయాలన్న కాకా ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్లు పి.మల్లికార్జున్, గుమ్మడి కుమారస్వామి, బొంతల రాజేశ్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, రాచకొండ కోటేశ్వర్లు, దుబాసి మల్లేష్, పాకాల గోవర్ధన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఎండి ముస్తాఫా, కల్వల సంజీవ్, నర్సింగ్ దొర, గట్ల రమేష్, తిప్పారపు మధు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కె.రాజేందర్, బంక రామస్వామి, తదితరులు పాల్గొన్నారు. రామగుండం పట్టణం రైల్వే స్టేషన్ ఏరియాలో రైల్వే బోర్డు మెంబర్ అనుమాస శ్రీనివాస్ (జీన్స్) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం అన్నదానం చేశారు. బసంత్ నగర్ కన్నాల గ్రామంలో కాంగ్రెస్ లీడర్ తొగరి తిరుపతి, పాలకుర్తిలో నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాకా జయంతి సందర్భంగా అన్నదానం చేశారు. అంతర్గాం మండల కేంద్రంలో రవి, తాజ్, ఎన్టీపీసీలో జావెద్, యైటింక్లయిన్ కాలనీలో సలావుద్దీన్ ఆధ్వర్యంలో ప్రాంతాలలో కూడా కాకా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# న్యూఇండియా పార్టీ"కి షోకాజ్ నోటీస్ జారీ

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, అక్టోబర్06(ఆకాంక్ష) : న్యూఇండియా పార్టీకి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం 324, ప్రజా ప్రతినిధి చట్టం 1951, సెక్షన్ 29-ఎ ప్రకారం రిజిస్టర్డ్ పార్టీ విధిగా నియామక ఆడిట్ అకౌంట్స్ సమర్పించాలని, అయితే న్యూఇండియా పార్టీ 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాల ఆడిట్ అకౌంట్స్ వివరాలను సమర్పించకపోవడం వల్ల షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి పార్టీ వార్షిక ఆడిట్ అకౌంట్స్ రిపోర్ట్, ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను ప్రతియేటా సమర్పించడం తప్పనిసరి అని, సమర్పించకపోయిన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం మార్గ దర్శకాలకు అనుగుణంగా షోకాజ్ నోటీసును ఇచ్చామని, పార్టీ అధికారి లేదా ప్రతినిధి నిర్దిష్ట సమయం లోపు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సమాధానం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని, స్పందించకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశముందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు వివరణ ఇవ్వకుండా వున్న ప్రకటనలను దృష్టిలో పెట్టుకుని న్యూఇండియా పార్టీకి ఈ షోకాజ్ నోటీసు జారీ చేయబడిందన్నారు. పార్టీ గుర్తింపునకు సంబంధించిన వివరణకు తదుపరి దశల్లో తగిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చూపాలి

**- పార్టీ గెలుపే లక్ష్యంగా గులాబీ సైనికులు పని చేయాలి...**

**- కాంగ్రెస్ పార్టీ మోసాలను మోసాలను ప్రజలందరికి అందరికీ వివరించాలి...**

**- కాంగ్రెస్ బాకి కార్డు ప్రతి ఇంటికి అందించాలి...**

**- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్...**





గోదావరిఖని,అక్టోబర్ 6(ఆకాంక్ష) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ సైనికులు తమ సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ అంతర్గం మండల ముఖ్య నాయకుల కార్యకర్తల విస్తుత స్థాయి సమావేశం రామగుండం పట్టణంలోని ఎ.వి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ప్రజలు అరిగోస పడుతున్నారని అన్నారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రైతులను రాజుగా మార్చితే... కాంగ్రెస్ పాలనలో రైతులను రోడ్డుమీదికి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. కెసిఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందని ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. అంతర్గాంను మండలంగా, ఎంపీడీవో పోలీస్ స్టేషన్ కార్యాలయం భవనాల నిర్మాణం చేసింది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. రామగుండం నియోజకవర్గంలో పాలకుర్తి అంతర్గాం మండలం రైతులకు ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు లక్ష్యంతో 60 కోట్లతో మూర్మూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసింది కేసీఆర్ అని గుర్తు చేశారు. లిస్టు ద్వారా 27 ఎల్ 17 ఎల్ ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించే ఆలోచన కేసీఆర్ హయాంలోనే జరిగిందన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరించాలని, కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను గ్రామంలోని ప్రతి ఇంటికి బీఆర్ఎస్ కార్యకర్తలు అందించాలని సూచించారు. పార్టీకి కార్యకర్తలే బలమని కార్యకర్తలు సైనికుల్లా పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి అని కోరారు. అనంతరం మాజీ కార్పోరేటర్ కౌశిక లత మాట్లాడుతూ...ఆడ బిడ్డను ఆశీర్వదించాలని రాబోవు ఎన్నికల్లో అంతర్గాం జడ్పీటీసీగా గెలిపించాలని అన్నారు. అంతర్గాం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తల అండ దండలతో ముందుకు సాగుతానని బిఆర్ఎస్ శ్రేణులను తాము కాపాడుకుంటామని అన్నారు. కార్యకర్తలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన మైసాలను వివరించాలని ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ బాకి కార్డులు అందించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి మాట్లాడుతూ... పార్టీ శ్రేణులకు అండగా నిలుస్త?మని వారికి ధైర్యంగా ఉంటామని అన్నారు. కేసీఆర్ పాలనలో అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ మైసాలను విసిగిపోయారని కేసీఆర్ పాలనను కోరుతున్నారు. రాబోవు స్దానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ సమావేశం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్ మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కొల సంతోష్ గౌడ్ మట్ట లక్ష్మి బండారి ప్రవీన్ ధరని రాజేష్ కొలిపాక మధుకర్ రెడ్డి ధర్మాజీ కృష్ణ సందెల మల్లయ్య కొల్లూరి సతీశ్ రాములు రమణ రెడ్డి జె.వి.రాజు పర్లపల్లి రవి నిమ్మరాజుల రవి తుంగపిండి సతీశ్ ఎలుక కోంరయ్య సరన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీధర్ బాబుని సన్మానించిన పూసల సంఘం నాయకులు

మంథని (ఆకాంక్ష) : మంథని పూసల సంఘం భవనానికి రూ. 20 లక్షల నిధులు కేటాయించడం పట్ల ఆ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పూసల సంఘం రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో మంథని పూసల సంఘం నాయకులు హైదరాబాద్ లో ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పట్టెం నర్సయ్య, చేను రవి, కావేటి సమ్మయ్య, కావేటి శ్రీనివాస్, కావేటి రవి, గుడ్ల గురువేష్ లు పాల్గొన్నారు.





# విశ్వబ్రాహ్మణ విద్యార్థులు ఆదర్శంగా నిలవాలి

**- ప్రతిభ పురస్కార్ అవార్డులు అందజేసిన వొపా**

గోదావరిఖని (ఆకాంక్ష) : వొపా రామగుండం నియోజకవర్గం ఆధ్వర్యంలో 2024 2025 విద్యా సంవత్సరములో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనపరిచిన 21మంది విశ్వ బ్రాహ్మణ విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ పురస్కారం, నగదు బహుమతితో పాటు జ్ఞాపిక అందజేశారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో రామగుండం నియోజకవర్గం వొపా అధ్యక్షులు బ్రహ్మ శ్రీ నాగుల మల్యాల రాజమౌళి చార్యులు అధ్యకత వహించగా ముఖ్య అతిథులుగా వొపా రాష్ట్ర కన్వీనర్ బ్రహ్మ శ్రీ వేములవాడ ద్రోణచారి, వొపా రాష్ట్ర కో కన్వీనర్ బ్రహ్మ శ్రీ కట్ట విష్ణువర్ధన్ గారు హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభ పురస్కార్, నగదు తో పాటు జ్ఞాపిక ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ... సమాజంలో విద్యతో పాటు విశ్వబ్రాహ్మణ విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తల్లిదండ్రుల సూచనలు పెడచెవిన పెట్టకుండా భవిష్యత్తులో మంచి మార్గాన్ని ఎంచుకొని సంస్కృతి సంప్రదాయాలు పాటించి విశ్వబ్రాహ్మణ విద్యార్థులుగా అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమములో రామగుండం వొపా ప్రధానకార్యదర్శి పానుగంటి స్వామి, పెద్దపల్లి జిల్లా స్వర్ణ కార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్, వొపా మంథని నియోజకవర్గం ప్రధానకార్యదర్శి ములుకళ్ల రజశేఖర్ గారు, పురోహితబ్రహ్మ ముత్తోజు వీరబ్రహ్మచార్యులు, ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, రామగుండం వొపా కోశాధికారి పానుగంటి మారుతి, ఉపాధ్యక్షులు కత్రోజు మోహనబాబు, కె రమణబాబు, సలహాదారులు పూసాల సదానందచారి, కాసార్ల ఆనంద్, మంచోజు స్రవంతి, మనంచోజు బ్రహ్మాచారి సంయుక్త కార్యదర్శి లు పొడిశెట్టి శంకరచారీ, బసవత్తుల రామయ్య, ఉట్నూరి రాజయ్య, మడుపోజు రవీంద్రచారీ, కార్యవర్గ సభ్యులు పానుగంటి రామస్వామి, పానుగంటి వెంకటేశ్వలు, వొపా సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విశ్వ బ్రాహ్మణ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

## - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





ములుగు,అక్టోబర్ 6, (ఆకాంక్ష న్యూస్): తెలంగాణ క్రాంతి, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలసి ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిట ర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కా ర్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు.ప్రతి విషయంలో అత్యం త జాగ్రత్త పాటించా లన్నారు.ఈ సంద ర్భంగా రిటర్నింగ్ అధికారులు ని ర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.ప్రతి మం డలంలో మూడు లేదా నాలుగు ఎం పీటీసీ లకు ఒక రిటర్నింగ్ అధికారినీ, ప్రతి జెడ్పిటిసి కు రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన మార్గద ర్శకత్వాలు రిట ర్నింగ్ అధికారులు హ్యాండ్ బుక్ లో సవివరంగా ఉన్నా యని వాటిని క్షుణ్ణం గా అవగాహన చేసుకొని దానికను గుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.

రిటర్నింగ్ అధికారులు ఎన్ని కల నిర్వహణ ని యమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని నామినే షన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురిం చాలని నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించి నచో దానికి గల కా రణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించా లని అభ్యర్థుల ఉప సంహరణ నోటీసు స్వీకరించాలని పోటీ చేయు జాబితా గు ర్తులు కేటాయింపు పోస్టల్ బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రాలు ఉపయో గించే బ్యాలెట్ పేపర్ ముద్రణ ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించేవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుం దని అన్నారు. ఏరోజుకారోజు టీ పోల్ సాఫ్ట్వేర్ లో ఆర్.ఓలు నివేది కలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా,రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు,మాస్టర్ ట్రైనర్లు,పాల్గొన్నారు.

# ఎన్నికలు ఏవైనా గులాబీ జెండా ఎగరడం ఖాయం

## - కష్టపడిన కార్యకర్తకు గుర్తింపు - సర్వే ప్రకారమే స్థానిక ఎన్నికల్లో టికెట్లు

జనగామ జిల్లా /పాలకుర్తి అక్టోబర్, 6 (ఆకాంక్ష న్యూస్) : పాలకుర్తి మండల కేంద్రంలోని ముత్తారం ఎంపీటీసీ క్లస్టర్ పరిధిలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం మాజీ మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించాలి, ఎర్రబెల్లి దయన్న చేసిన అభివృద్ధిని చూపించాలనీ బీఆర్ఎస్ పార్టీ తరపున నిలబడ్డ అభ్యర్థిని భారీ మెజార్టీ తో గెలిపించాలి తెలిపారు.స్థానిక ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది,ప్రజలు వాస్తవాలు తెలుసుకొని బాధపడుతున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాచర్ల ఎల్లయ్య, చింతకింది ఉపేందర్ పార,వేన్నమనేని మురళీధర్ రావు,పొడిశెట్టి సురేష్ ,గాదరి సోమేశ్వర్ ,గ్యార ఎల్లయ్య , భారత హేమలత ప్రభాకర్ ,కూనూర్ కుమార్ ,గ్యార అంజయ్య,కూనూరు మధు,గ్యార సిద్దార్థ ,కర్ర భాస్కర్, భూక్య రవీందర్, గ్యార సాయికుమార్ గ్యార సుధీర్, గ్యార రవి , యాట యాదగిరి ,బిసు నారాయణ మరియు ఇతర నాయకులు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.






# అంతర్గత డ్రైనేజీల అభివృద్ధిపై దృష్టి పెట్టండి

## -గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## -మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే





గుడివాడ అక్టోబర్ 06: పట్టణ పరిధిలోని అంతర్గత డ్రైనేజీల సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే క్రమం తప్పకుండా అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శివారు కాలనీలైన ధనియాలపేట కాలనీ, వాంబే కాలనీ, న్యూ ఇందిరానగర్ కాలనీల్లో రూ.10 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. గుడివాడ సత్యనారాయణపురంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారంపై అధికారులతో ఎమ్మెల్యే రాము చర్చించారు. గుడివాడ పట్టణంలోని అంతర్గత డ్రైనేజీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రత్యేక ప్రణాళికలతో వాటిని అభివృద్ధి పరచాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణంలో సానిటేషన్ మెరుగుకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు.

# ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐ వి ఎఫ్) పద్ధతిలో ఆవు దూడ జననం

## -పశుసంవర్ధక శాఖ అధికారులను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్





(ఆకాంక్ష న్యూస్)మచిలీ పట్నం: అక్టోబరు 06 :ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐ వి ఎఫ్) పద్ధతిలో ఆవు దూడ జన్మించడం పట్ల జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హర్షిస్తూ, ఇది జిల్లాకు ఎంతో గర్వకారణమని పశుసంవర్ధక శాఖ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో మీకోసం కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని ప్రకటించారు. మొవ్వ మండలం, చినముత్తేవి గ్రామంలో జొన్నలగడ్డ హనుమకుమార్ కు చెందిన ఆవుకు ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐ వి ఎఫ్) పద్ధతిలో ఆవు దూడ జన్మించిందని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వారిని అభినందించి అందుకు సంబంధించిన వివరాలను పశు సంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఎన్ చిన నరసింహులు ఆ వివరాలను వెల్లడిస్తూ ప్రొఫెసర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎం ముత్తారావు ఆధ్వర్యంలో పశుగణాభివృద్ధి సంస్థ పశు వైద్యులు డాక్టర్ టి శ్రీమన్నారాయణ, డాక్టర్ర ఎన్ ఆర్ శ్రీకాంత్ లు పశు పరిశోధన స్థానం, లాం ఫారం, గుంటూరులో గల పిండోత్పత్తి ప్రయోగశాలలో మేలు జాతి గిర్, ఒంగోలు ఆవు నుండి అండాలు సేకరించి వాటిని ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ మేలు జాతి ఆబోతు వీర్యంతో ఫలదీకరణ చేసి ఏడు రోజులు ప్రయోగశాలలో శాస్త్రీయ విధానంలో పిండాలుగా మార్చి ద్రవ నత్రజనిలో భద్రపరుస్తారని తెలిపారు. ఆవు ఎదకు వచ్చిన ఏడవ రోజు భద్రపరిచిన పిండాన్ని బట్ల పెనుమర్రు పశు వైద్యాధికారి బి విజయ్ కుమార్ ఆవు గర్భంలో ప్రవేశ పెట్టడం జరిగిందని, 9 నెలల అనంతరం అక్టోబర్ 6వ తేదీ సోమవారం ఉదయం 10:30 గంటలకు మగ ఆవు దూడ జన్మించిందని తెలిపారు. త్వరలో లింగ నిర్ధారిత పిండములను కూడా క్షేత్రస్థాయికి సరఫరా చేస్తున్నామని దీని ద్వారా కేవలం ఐ వి ఎఫ్ ఈ టి ఆడ దూడ మాత్రమే పుడుతుందని వివరించారు.

# మూతపడిన గ్రంధాలయం




ఉంద్రాజవరం,(ఆకాంక్ష న్యూస్) : గ్రంథ పాలకుడు తణుకు బదిలీ అవ్వడంతో పాటు స్లీవర్ మానేయడం వల్ల ఉంద్రాజవరం శాఖా గ్రంధాలయం మూత బడినది. మూడు దశాబ్దాల క్రిందట స్థానిక విద్యార్థులు, ఉపాధ్యాయులు నాటకాల ప్రదర్శించడం ద్వారా వచ్చిన సొమ్ముతో కచేరి చావిడి సమీపంలో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. అనంతరం 2008 సంవత్సరంలో పంచాయతీ స్థలం కేటాయించడంతో ప్రభుత్వ నిధులు దాతల సహకారంతో పక్కా భవనం నిర్మించారు. గ్రంథాలయాల పన్నుల చెల్లింపు నిర్లక్ష్యం ఫలితంగా అభివృద్ధికి నోచుకోని విజ్ఞానం భాండాగారాలు ప్రజల పన్నులు చెల్లిస్తున్న ఆ పన్ను ల్లో గ్రంథాలయాల వాటా జమ చేయడంలో ప్రభుత్వ శాఖల నిర్లక్ష్యం చేస్తున్నాయి. దాంతో నిరుద్యోగ యువతీ యువకులకు అండగా నిలిచే గ్రంథాలయాల అభివృద్ధి కుంటు పడుతుంది. గ్రామపంచాయతీలు వసూలు చేసిన పనుల్లో 8 శాతం గ్రంథాలయాల వాటాగా జమ చేయాలి. ఆ నిధులు ఎప్పటికప్పుడు చెల్లించవలసి ఉన్న అలా జరగడం లేదు. దాంతో ఏళ్ళుగా మండలంలో అయితే లక్షలు, నియోజవర్గ స్థాయిలో అయితే కోట్లలో బకాయిలు పేరుకు పోయాయి. నిధులు లేక గ్రంథాలయాలకు స్థానిక సంస్థల నుంచి పన్నులు (సెస్ )రూపంలో నిధులు సమకూరుతాయి. ఆ నిధులు చెల్లింపులు లేకపోవడంతో మండలంలోని ఉంద్రాజవరం శాఖా గ్రంథాలయం అభివృద్ధికి నోచుకోవడం లేదు. గ్రంథాలయం లోపల ఫ్లోరింగ్ దిగిపోవడంతో, ఫ్లోరింగ్ పై వేసిన టైల్స్ కూడా దిగిపోవడంతో వాటిపై నడుస్తున్న పాఠకులు జారిపోవడంతో ప్రమాదాలు గురవుతున్నారు. గత ఎనిమిదేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని పాఠకులు ఆరోపిస్తున్నారు. అలాగే మరుగుదొడ్డి వద్ద సైతం ఫ్లోరింగ్ దెబ్బతింది. గోడలు బీటలు తీసాయి.

# నిరాశ్రయులకు భోజన సౌకర్యం కల్పించటం అభినందనీయమం

## – బిజెపి పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ



గుడివాడ:ఆకునూరి వెంకట్రావు వర్ధంతి సందర్భంగా నిరాశ్రయుల ఆశ్రమంలో వున్న వృద్ధులకు భోజనం అందజేయు డం అభినందనీయమని బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్కె) అన్నారు. శనివారం స్థానిక మందపాడులోని నిరాశ్రయుల ఆశ్రమంలో ఆకునూరి వెంకట్రావు వర్ధంతిని పురష్కరించుకుని వృద్ధులకు భోజనం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ,ఆర్కె మాట్లాడుతూ అన్నదానం పరబ్రహ్మ స్వరూపం అనే నినాదంతో ఆకునూరి వెంకట్రావు వర్ధంతి సందర్భంగా అయన కుటుంబ సభ్యులు ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, పేదవారికి ఆహారం అందజేయడం జరిగిందన్నారు. చాలామంది ఇలాంటి కార్యక్రమాలు బంధుమిత్రులతో ఎంతో ఖర్చు వెచ్చించి కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. కానీ ఆకునూరి కుటుంబ సభ్యులు వారి తండ్రి వర్ధంతి సందర్భంగా పేదవారికి, ఆకలితో ఉన్న అన్నార్తులకు ఆహారం అందజేయడం చాలా మంచి కార్యక్రమన్నారు.




# మోసపు కాంగ్రెస్ సర్కారుకు స్థానిక సమరంలో బుద్ధి చెప్పాలి

## - జెడ్పీ ఎంపీపీ సర్పంచ్ ఎన్నికల్లో గులాబీ జెండాదే విజయం - మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

(ఆకాంక్ష న్యూస్)

రామగుండం, అక్టోబర్ 6 : మోసపూరిత వాగ్దానాలు అబద్ధపు హామీలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల్లో ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చలేదని మళ్లీ స్థానిక ఎన్నికల్లో ఓటు అడిగేందుకు ఎలా వస్తారని పెద్దపెల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ అన్నారు సోమవారం రామగుండం పట్టణంలో ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అంతర్గాం మండల స్థాయి బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో హామీల గ్యారెంటీ కార్డు పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేసిందని అందుకే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల గ్యారంటీ అమలు చేయకుండా స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వస్తున్న ఆ పార్టీ నేతలను కాంగ్రెస్ బాకీ కార్డు ప్రతి ఇంటికి పంచి వారిని నిలదీసే కార్యక్రమానికి ప్రతిబిఆర్ఎస్ కార్యకర్త సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడింది కేసీఆరేనని తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చింది రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది తనేనని మాజీ ఎమ్మెల్యే చందర్ గుర్తు చేశారు కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో తాసిల్దార్ ఎంపీడీవో ప్రభుత్వ వైద్యశాలలు పాఠశాలలు కాలేజీలు మెడికల్ కాలేజీలు నూతన బస్ స్టేషన్ భవనాలు ప్రతి గ్రామంలో రైతు వేదికలు వైకుంఠ ద్వారాలు లాంటివి అనేకము నిర్మాణముతో పాటు రైతులను రారాజులుగా చేసేందుకు రైతుబంధు రైతులు చనిపోతే వాళ్ల కుటుంబానికి ఆర్థిక ఆసరా కోసం రైతు బీమా రైతులకు గిట్లబాటు ధర మధ్య దళారీలు లేకుండా రైతులు పండించిన ధాన్యము కొనుగోలు నేరుగా రైతుల అకౌంట్లోనే డబ్బులు చెల్లించిన రైతు సర్కారు కెసిఆర్ పాలన కాదా అని మాజీ ఎమ్మెల్యే చందర్ గుర్తు చేశారు ఎల్లంపల్లి ప్రాజెక్టు కాంగ్రెస్ హయాంలో నిర్మించడానికి పూర్తి చేయడానికి అనేక సంవత్సరాలు పట్టిందని అదే కాళేశ్వరం ఐదు సంవత్సరాల కాలంలోనే పూర్తి చేయడంతో పాటు ఉత్తర తెలంగాణలోని రైతుల వ్యవసాయ భూములకు సాగునీరు ప్రజలకు తాగునీరు అందించిన అపర భగీరథుడు టిఆర్ఎస్ అధినేత కేసిఆరేనని అన్నారు ఎల్లంపల్లి బ్రాహ్మణపల్లి వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కు భూమి పూజ సీఎం హెూదాలో కెసిఆర్ చేశారని ఫలితంగా లిఫ్టింగ్ ఇరిగేషన్ ద్వారా ఈరోజు వందలాది ఎకరాలకు సాగునీరు కుక్కల గూడూరు బండవాగుప్రాజెక్టులోకి లిఫ్ట్ నీరు అందుతుందని ఇది టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగింది వాస్తవం కాదా అన్నారు. ప్రతి రంగంలో ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రతి ఇంటి ఇంటికి ప్రతి గడపకు టిఆర్ఎస్ పాలన అందించిందని ఇప్పుడు కాంగ్రెస్ వాటిని ప్రజలకు అందించకుండా తప్పుడు మాటలతో అంకెల గారడితో మోసపూరిత పాలన సాగిస్తుందని దుయ్యబట్టారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అడుగడుగునా మోసం చేస్తూ ఆగం పాలన నడుపుతూ రైతులను రాచి రంపాన పెడుతూ గోసలపాలు చేస్తుందని అందుకే స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడగవచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీస్తూ గులాబీ పార్టీ సత్తా చాటాలని కోరారు జడ్పిటిసి ఎంపీపీ సర్పంచ్ ఎన్నికల్లో అంతర్గాం పాలకుర్తి మండలాల్లో బి ఆర్ ఎస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని కాంగ్రెస్ పార్టీకి ఘోరపరాజయం తప్పదని అన్నారు అంతర్గాం మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు అంతర్గాం మండల బి ఆర్ ఎస్ జెడ్పిటిసి అభ్యర్థిగా కౌశిక్ లత హరికి పార్టీ టికెట్ ఇచ్చి స్థానిక ఎన్నికల్లో నిలుపాలని మూకుమ్మడిగా కోరుతున్నారని అందుకు పూర్తిస్థాయి సమ్మతి తెలుపుతూ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని ఎప్పుడూ ఎన్నికలు వచ్చినా అంతర్గాం మండల మన పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా కౌశిక్ లత హరిణి గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లాగా కదిలి పని చేయాలని చేస్తారనే విశ్వాసం ఉందని మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ముఖ్య కార్యకర్తల హర్ష ధ్వనుల మధ్య అన్నారు ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు పెడితే తెలంగాణ రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు చిత్తుచిత్తుగా ఓడిపోతారని రాబోయేది మళ్లీ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆరే సీఎం అని అన్నారు కేటీఆర్ సారథ్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో పాలకుర్తి అంతర్గాం మండలాల్లో జడ్పిటిసి ఎంపీపీ సర్పంచులను అన్ని స్థానాలను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ఇక్కడి నుంచే ప్రతి నాయకుడు కార్యకర్త ప్రతిన భూని సైనికులు లాగా రంగంలోకి దిగి బి ఆర్ ఎస్ జెండా సత్తాను మరింత ఇమడింపజేసేందుకు కదలాలని మాజీ ఎమ్మెల్యే కోరుకొంటిచందర్ కోరారు బిఆర్ఎస్ మండల నాయకులు కోల సంతోష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్ కౌశిక్ హరి మాజీ డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు పర్లపల్లి రవి మాజీ కార్పొరేటర్లు జేవి రాజు కౌశిక్ లత అంతర్గా మండల మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ మహేందర్రెడ్డి పెద్దంపేట్ జెడ్పిటిసి కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి మాజీ సర్పంచులు కృష్ణ ధరణి రాజేష్ బండారి ప్రవీణ్ కొల్లూరి సత్య సతీష్ గుమ్మల రవి సందెల మల్లయ్య దేవక్క రామన్న నిమ్మ రాజుల రవి కుక్క గంగా ప్రసాద్ తిరుపతి నాయక్ గాలెంకిప్రసాద్ గోశిక తిరుపతి బండి శ్రీనివాస్ బండి మహేష్ ఆముల శరణ్ పుట్ట శ్రీనివాస్ టిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు



# ఆడబిడ్డను ఆశీర్వదించండి :: కౌశిక్ లత హరి

(ఆకాంక్ష న్యూస్)

రామగుండం, అక్టోబర్ 6 : బిఆర్ఎస్ జెండా పట్టి అందరి కుటుంబాల్లో కుటుంబ సభ్యురాలిగా మీ ఆడబిడ్డగా ఆదరించి ఆశీర్వదించి అంతర్గా మండల బిఆర్ఎస్ అభ్యర్థిగా నిలబెట్టి విజయాన్ని అందించాలని వేడుకుంటున్నానని బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కౌశిక్ లత హరి కోరారు. సోమవారం రామగుండం పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన అంతర్గాం మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల అభిప్రాయాలతో వారి కష్టసుఖాలతో భాగస్వాములమై అండగా నిలుస్తూ ఇప్పుడు ఈ అవకాశం రావడంతో మీ ఆడబిడ్డను ఆదరించి అంతర్గాం మండల జడ్పిటిసి టికెట్తో పాటు ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారీ మెజార్టీతో గెలిపించాలని మీ అక్క చెల్లిగా ఈ సమావేశంలో వేడుకుంటున్నానని కౌశిక్ లత హరి కోరగానే సమావేశానికి హాజరైన బిఆర్ఎస్ నేతలంతా ఒకే కంఠంతో కౌశిక్ లత అంతర్గాం మండల జెడ్పిటిసి విజయం ఖాయమని నినదించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.



# పోలీసులంటే మాకు గౌరవం ఉంది

## - బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వేధించొద్దు
## - వచ్చేది కేసీఆర్ పాలనే
## - అందరి అభిష్ఠం మేరకే జడ్పీటీసీగా పోటీలో లత
## - పార్టీ నిర్ణయం మేరకే

(ఆకాంక్ష న్యూస్)

రామగుండం, అక్టోబర్ 6 : బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను అనేక రకాలుగా పోలీసులు వేధిస్తున్నారని అయినా భరిస్తున్నామని, పోలీసులు అంటే గౌరవం ఉందని కార్యకర్తలను వేధించడం భయపెట్టడం ఆపాలని పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించాలని బిఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి అన్నారు. సోమవారం రామగుండం పట్టణంలోని ఫంక్షన్ హాల్లో నిర్వహించిన అంతర్గాం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. తనకు పదవి ఉన్నా లేకుండా ప్రజల మధ్యనే ఉంటున్నామని ప్రజల కోసమే పని చేస్తున్నామని ఇప్పుడు అంతర్గాం మండల జడ్పిటిసిగా పోటీలో నిలబడే అవకాశం వచ్చిందని పార్టీ నిర్ణయం మేరకే నా సతీమణి కౌశికలత రంగంలో ఉంటుందని ముఖ్య అతిథిగా వచ్చిన బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోర్ కంటి చందర్ సమక్షంలో కార్యకర్తలకు కౌశిక్ హరి స్పష్టం చేశారు. బిఆర్ఎస్ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని బిఆర్ఎస్ పార్టీ జెడ్పిటిసి ఎంపీపీ సర్పంచు వార్డు సభ్యుల అభ్యర్థులను అంతర్గాం పాలకుర్తి మండలాల్లో గెలిపించేందుకు నిరంతరం శ్రమిస్తామని ఈ స్థానిక ఎన్నికల్లో రెండు మండలాల్లో గులాబీ జెండా ఎగురుతుందని కౌశిక్ హరి తన ధీమాను వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు భయపడవద్దని అన్నింటికీ దీటుగా నిలబడి కబడి ఎదుర్కొందామని బిఆర్ఎస్ విజయాన్ని ఏ శక్తి అడ్డుకోలేదని ఆ పార్టీ కార్యకర్తలకు హరి భరోసా అందించారు.




# కెసిఆర్ పాలనను కోరుతున్న ప్రజలు

## - ప్రజలను వచించించిన కాంగ్రెస్ ప్రభుత్వం - బాకి కార్డును ప్రతి గడపకు తీసుకువెళ్తాం
## - కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరిస్తాం - మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

(ఆకాంక్ష న్యూస్)

కోల్‌సిటి గోదావరిఖని), అక్టోబర్ 6 : కాంగ్రెస్ మ్మెసపూరిత పాలనకు విసిగిపోయునా ప్రజలు కేసీఆర్ పాలనను కోరుతున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు అబద్దాలకు మోసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రేవంత్ సర్కారని ఆయన ఆరోపించారు. గోదావరిఖని తిలక్ నగర్ డౌన్ విజయమ్మ నిలయంలో ఆదివారం ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకులు కౌశికహరి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బాకి కార్డును వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదని దినిపై స్దానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చేప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమ యంలో దొంగ హామీలు ఇవ్వడ అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్‌కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజా ల్లోకి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, పార్టీ కార కర్తలు బాకీ కార్డును గడపగడపకూ తీసుకె ప్రజలను చైతన్యం చేయాలని పిలుపు చ్చారు. కాంగ్రెస్ పార్టీ మెసాలను విసిగిపోయున ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన ను కోరుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజలను మ్మెసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి రాబోవు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. అనంతరం డివిజన్‌లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ బాకి కార్డులను అందించారు. ఈ విలేఖరుల సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, చెలకలపల్లి శ్రీనివాస్, బోడ్డు రవీందర్,బోడ్డుపల్లి శ్రీనివాస్, ఇంజపురి నవీన్ కుమార్, మేతుకు దేవరాజ్, నారాయణదాసు మారుతి, నీరటి శ్రీనివాస్, మేడి సదానందం, దొమ్మేటి వాసు, సట్టు శ్రీనివాస్, బుర్ర వెంకటేష్, ఇరుగురాళ్ల శ్రావన్, కొడి రామకృష్ణ, సారయ్య నాయక్, కోర్రీ ఓదేలు, ముద్దసాని సంధ్యా రెడ్డి, చింటూ, కనకలక్ష్మి,గుర్రం పద్మ,రామరాజులుపాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మరణించిన సింగరేణి ఉద్యోగికి

# 1 కోటి 10 లక్షల ఇన్స్యూరెన్స్ క్లెయిమ్

## - చెక్కును నామినీకి అందించిన ఎస్బీఐ అధికారులు

(ఆకాంక్ష న్యూస్)

భూపాలపల్లి, అక్టోబర్ 6 : రోడ్డు ప్రమాదంలో మరణించిన సింగరేణి ఉద్యోగికి 1 కోటి 10 లక్షల ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ క్లెయిమ్ చెక్కును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) భూపాలపల్లి శాఖ అందజేసింది. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పనిచేసిన జక్కం దుర్గారాణి రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించగా, నామిని అయిన ఆమె కుమార్తె అభినవకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ మొత్తమైన రూ.1,10,00,000 (కోటి పది లక్షలు) చెక్కును సోమవారం భూపాలపల్లిలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ గణేశ్యాం సోలెంకి, రీజినల్ మేనేజర్ శ్రీ నాగవెంకట సుబ్బారావు సమక్షంలో అభినవకు ఈ చెక్కు అందజేయడం జరిగింది. సింగరేణి కంపెనీతో ఇటీవల ఎస్‌బిఐ బ్యాంకు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, సింగరేణిలో పనిచేసే ప్రతి రెగ్యులర్ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో కోటి రూపాయల ఇన్సూరెన్స్ సదుపాయం ఉచితంగా లభిస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్‌బిఐ డీజీఎం గణేశ్యాం సోలెంకి మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగుల కోసం ఎటువంటి అదనపు రుసుము లేకుండా కోటి రూపాయల ప్రమాద భీమా సదుపాయం అందిస్తున్నామన్నారు. కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అలాగే సింగరేణి ఉద్యోగులు తమ జీత ఖాతాలను ఎస్‌బిఐ బ్యాంకుకు మార్చుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్‌బిఐ భూపాలపల్లి బ్రాంచ్ మేనేజర్ శ్రీ నాగరాజు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.




# అన్ని ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ మొక్కలు నాటాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

(ఆకాంక్ష న్యూస్)

కరీంనగర్, అక్టోబర్ 6 : జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వార్డు, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, ప్రసూతి గది తదితర విభాగాలను పరిశీలించారు. ఇక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీ మాతా శిశు సంరక్షణ కార్డును పరిశీలించి టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుభ్రం చేయించాలని, ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలను నాటించాలని సూచించారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యతను గర్భిణీలకు వివరించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు.బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలి అన్ని పాఠశాలల్లోనూ బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఐదవ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠం చదివించారు.

# గ్రీన్ ఫీల్డ్ నాగపూర్- హైదరాబాద్ హైస్పీడ్ కారిడార్ అభివృద్ధికి డీపీఆర్

## - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్

(ఆకాంక్ష న్యూస్)

కరీంనగర్, అక్టోబర్ 6 : తెలంగాణ రవాణా మరియు రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ ఆధ్వర్యంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రంలో విజన్ 2047లో భాగంగా జాతీయ రహదారుల మాస్టర్ ప్లాన్ కింద నాగపూర్ నుండి హైదరాబాద్ వరకు హై స్పీడ్ కారిడార్ అభివృద్ధికై డిపిఆర్ తయారీ కోసం అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలోని గంగాధర, రామడుగు, కొత్తపల్లి మండలాల్లోని పలు గ్రామాల మీదుగా ఈ కారిడార్ వెళ్తున్నందున భూ సేకరణ, పరిహారం తదితర వివరాల గురించి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివరించారు.




# విశ్వబ్రాహ్మణ విద్యార్థులు ఆదర్శంగా నిలవాలి

## - ప్రతిభ పురస్కార్ అవార్డులను అందజేసిన వొపా

(ఆకాంక్ష న్యూస్)

కోల్‌సిటి (గోదావరిఖని), అక్టోబర్ 6 : రామగుండం నియోజకవర్గం వొపా ఆధ్వర్యంలో 2024-2025 విద్యా సంవత్సరములో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనపరిచిన 21మంది విశ్వ బ్రాహ్మణ విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ పురస్కారం, నగదు బహుమతితోపాటు జ్ఞాపిక అందజేశారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం రాత్రి రామగుండం నియోజకవర్గం వొపా అధ్యక్షులు బ్రహ్మ శ్రీ నాగులమల్యాల రాజమౌళి చార్యులు అధ్యకత వహించగా ముఖ్య అతిథులుగా వొపా రాష్ట్ర కన్వీనర్ బ్రహ్మ శ్రీ వేములవాడ ద్రోణచారి, వొపా రాష్ట్ర కో కన్వీనర్ బ్రహ్మ శ్రీ కట్ట విష్ణువర్ధన్ హాజరైవిద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభ పురస్కార్, నగదుతో పాటు జ్ఞాపిక ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సమాజంలో విద్యతో పాటు విశ్వబ్రాహ్మణ విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తల్లిదండ్రుల సూచనలు పెడచెవిన పెట్టకుండా భవిష్యత్తులో మంచి మార్గాన్ని ఎంచుకొని సంస్కృతి సంప్రదాయాలు పాటించి విశ్వబ్రాహ్మణ విద్యార్థులుగా అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. రామగుండం వొపా ప్రధానకార్యదర్శి పానుగంటి స్వామి, పెద్దపల్లి జిల్లా స్వర్ణ కార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్, వొపా మంథని నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ములుకల్ల రాజశేఖర్, పురోహితబ్రహ్మ ముత్తోజు వీరబ్రహ్మాచార్యులు, ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, రామగుండం వొపా కోశాధికారి పానుగంటి మారుతి,ఉపాధ్యక్షులు కత్రోజు మోహనబాబు, సలహాదారులు పూసాల సదానందచారి, కాసార్ల ఆనంద్, మంచోజు స్రవంతి, మనంచోజు బ్రహ్మాచారి సంయుక్త కార్యదర్శి లు పొడిశెట్టి శంకరచారీ, బసవత్తుల రామయ్య, ఉట్నూరి రాజయ్య, మడుపోజు రవీంద్రచారీ, కార్యవర్గ సభ్యులు పానుగంటి రామస్వామి, పానుగంటి వెంకటేశ్వలు, వొపా సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విశ్వ బ్రాహ్మణ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అలాయ్ బలాయ్ ఐకమత్యానికి, సోదర భావాన్ని పెంపొందిస్తుంది

## - జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్

## - ఖనిలో ఘనంగా అలాయ్ బలాయ్ కార్యక్రమం

(ఆకాంక్ష న్యూస్)

కోల్‌సిటి (గోదావరిఖని), అక్టోబర్ 6 : అలాయ్ బలాయ్ కార్యక్రమం ఐకమత్యతకు, సోదర భావాన్ని పెంపొందించుటకు ఉప యోగ పడుతుందని జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందం పేర్కొన్నారు. గోదావరిఖని పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో అలాయ్ బలాయ్ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో అలాయి బలై సంస్కృతి అనాదిగా ఉన్నదని దాన్ని క్యాతం వెంకటరమణ కొనసాగిస్తూ రావడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ ఉద్యమం తర్వాత అలాయ్ బలాయ్ కార్యక్రమం ద్వారా ఇంతమంది ఒక దగ్గర కలవడం ఆనందదాయకమైన విషయమన్నారు. ప్రత్యేకంగా భేదభావ్యాలు మరిచి అందరు అన్నదమ్ముల వలె కలిసి ఉండడానికి ఈ వేదిక దోహదం చేస్తుందని అన్నారు. వేదిక మీద 50మంది కుల సంఘాల ప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. సామాజిక ఐక్యవేదిక కన్వీనర్ క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ సమాజంలో అసమానతలను రూపుమాపుటకు ప్రజలందరినీ ఒకే తాటిపైకి తీసుకురావడం కోసం అనేకమంది సంఘసంస్కర్తలు పనిచేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని కుల సంఘాల ప్రతినిధులు ఫలితం ఆశించకుండా ప్రజల కోసం పనిచేయాలని తెలియజేశారు. అలాయి బలాయి ఆహ్వాన సమితి అధ్యక్షులు బండారి రాజమల్లు, ప్రధాన కార్యదర్శి సబ్బు మల్లయ్య, రెడ్డి భాస్కర్, దుబాసి బొందయ్య, బూడిద మహేందర్, రామ్ టెంకి శ్రీనివాస్, కుంభాల గోపాల్,తో పాటు ఎల్ రాజయ్య, కానుగంటి శ్రీనివాస్, మొుక్క రాజయ్య సార్, అశోక్ రావు,వెంకటేశ్వర్లు,దుండే మల్లేష్ బొంకూరి మధు, చల్ల ప్రవీణ్, కొండ పలకల నరేష్, వీరేశం, కనకయ్య, రవీందర్, కోడూరు రమేష్, సులువ లక్ష్మీ నరసయ్య, రామయ్య సార్, అపర్ణ, బుంగ మహేష్‌లతోపాటు దాదాపు 500 మందికి పైగా వివిధ కులా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ వంటకాలైన మక్కా ఘటక, జొన్న ఘటక, రాగిసంకటి, జొన్న రొట్టె, అంబలి, రాగి జావా, బోటి, కాళ్ల తలకాయ సూపు, బబ్బెరగుడాలు, శనిగ గుడాలు, బొబ్బర గారెలు, పెసరరు గారెలు బగారా అన్నం, చికెన్ కర్రీ, అందించారు.



# న్యాయవాదిపై దాడికి నిరసగా ఖనిలో న్యాయవాదుల ధర్నా

(ఆకాంక్ష న్యూస్)

గోదావరిఖని టౌన్, అక్టోబర్ 06 : స్థానిక న్యాయవాది గుల్ల రమేష్‌పై కొంతమంది దాడి చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కోర్టు నుంచి ఖని ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ నిత్యం న్యాయం కోసం పరితపించే న్యాయవాదులపై పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో దాడి చేయడం దారుణమన్నారు. న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, దాడులకు పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, సంయుక్త కార్యదర్శి ముచ్చకుర్తి కుమార్, ఇతర న్యాయవాదులు ఎరుకల ప్రదీప్ కుమార్, దేశెట్టి అంజయ్య, పంగ శంకర్, పులిపాక రాజ్ కుమార్, బల్మూరి అమరేందర్ రావ్, మేడ చక్రపాణి, చందాల శైలజ, పెట్టం శ్రీనివాస్, గోసిక ప్రకాష్, కొసన శ్రీనివాస్, వేల్పుల అరుణ్ కుమార్ యాదవ్, అవినాష్, వెంకటేష్, సుజాత, రేష్మ, తిలక్ తదితరులున్నారు.

# కార్మికుల హక్కుల సాధనకు కృషి చేస్తున్న ఏఐటియుసికి సభ్యత్వం చేయాలి

## - ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

(ఆకాంక్ష న్యూస్)



కోల్ సిటి (గోదావరిఖని), అక్టోబర్ 6 : సింగరేణిలో చరిత్ర కలిగినది ఏఐటియుసి యూనియన్ అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ కార్మికులను కోరారు. సోమవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ లో ఏఐటియుసి యూనియన్ కు మెంబర్ షిప్ ను చేసేందుకు ఆయన కార్మికుల తో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం గత ఎనిమిది దశాబ్దాలుగా అనేక మంది యూనియన్ నాయకులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా అనేక పోరాటాలు చేసి కార్మికుల కు హక్కులు సాధించి పెట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి అధికారిక పదవులు లేకున్నా, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల అండతో పోరాటాలు, సమ్మె లు చేసి హక్కులు సాధించిన చరిత్ర ఏఐటియుసి కి ఉందని ఆయన తెలిపారు. సింగరేణి లో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా ఏడవ సారి గెలిచిన తరువాత కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం తో నిరంతరం చర్చలు జరిపి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. గత ఎనిమిది దశాబ్దాలుగా కార్మిక వర్గం ఇచ్చిన సభ్యత్వం తో యూనియన్ ను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. కార్మిక వర్గం ఏఐటియుసి కి అధిక సంఖ్యలో మెంబర్ షిప్ చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు కలవేణి రాజేష్, కొరిమి శ్రావణ్ కుమార్, సమ్మయ్య, నగేష్, వెంకటేష్, ఎర్రగొల్ల చేరాలు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి

## - అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్



(ఆకాంక్ష న్యూస్)

వనపర్తి, అక్టోబర్ 6 : స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచార పోస్టర్లు, కరపత్రాల ముద్రణలో ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్ ప్రింటింగ్ ప్రెస్ యజమానులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో జారీకానున్న నేపథ్యంలో సోమవారం వనపర్తి జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి ప్రచార సందర్భంగా కరపత్రాలు, పోస్టర్ల ముద్రణలో ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రచార సామాగ్రి అయిన పోస్టర్లు, కరపత్రల్లో ఎక్కడ కులం, మతపరమైన అంశాలను ప్రస్తావించరాదని, అదేవిధంగా వ్యక్తిగత విమర్శలు లేకుండా చూసుకోవాలని సూచించారు. పబ్లిషర్ నుండి ఫారం-ఎలో డిక్లరేషన్ తీసుకోవాలని, ఫారం ఎ,బితో పాటు ముద్రించిన నాలుగు కర పత్రాలను జతపరచి మండల కార్యాలయానికి లేదా కలెక్టరేట్‌కు పంపించాలని సూచించారు. ముద్రించిన కరపత్రం లేదా గోడ పత్రికపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా ఖచ్చితంగా పేర్కొనాలని, ఎన్ని పేజీలు ముద్రించారు, అందుకు తీసుకున్న పైకం ఎంత అనే వివరాలు ఫారం-బిలో చూపెట్టాలని సూచించారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాల్గొన్నారు

# ఎన్నికల శిక్షణ తరగతులకు హాజరు కానీ ప్రిసైడింగ్ అధికారులకు చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు




(ఆకాంక్ష న్యూస్)

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 6 : జడ్పీటీసీ, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకై ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు హాజరు కాని వారిపై క్రమ శిక్షణ చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు హెచ్చరించారు. సోమవారం తుర్కపల్లి మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనే ప్రిసైడింగ్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ఒక్కరికి కూడా మినహాయింపు ఇవ్వబడదన్నారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా విధులకు హాజరు కావాల్సిందే అన్నారు.ప్రతి ఒక్కరు శిక్షణ కార్యక్రమములో పాల్గొనాలని, ఈరోజు శిక్షణ కార్యక్రమం నకు హాజరు కానీ వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ ఎలక్షన్స్‌లో నిర్వహణలో ఎలాంటి తప్పులు చేయకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి అన్నారు. ఏమి అయినా సందేహాలుంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఎం ఎజెండా

## - స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పోటీ - సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి



(ఆకాంక్ష న్యూస్)

మంచిర్యాల, అక్టోబర్ 06 : ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఎం పార్టీ ఎజెండా అని, రాష్ట్రంలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో సిపిఎం అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, చెన్నూరు మండల కార్యదర్శి బొడెంకి చందు లు తెలిపారు. సోమవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ చెన్నూరు మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, గత అనేక సంవత్సరాలుగా మండల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నాయకత్వంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. నిత్యం ప్రజల కోసం పనిచేస్తు, సిపిఎం తరపున పోటీ చేస్తున్న ప్రజా ఉద్యమకారులను సిపిఎం అభ్యర్థులను జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోగే నాగ జ్యోతి, సిడం సమ్మక్క, బోండ్ల సరిత, నాగుల మహేష్ లు పాల్గొన్నారు.

# కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగం వెంటనే నిలిపివేయండి

## జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత



(ఆకాంక్ష న్యూస్)

మంచిర్యాల, అక్టోబర్ 06 : జిల్లాలో చిన్నపిల్లలలో దగ్గును నియంత్రించేందుకు వినియోగించే కోల్డ్ రిఫ్ సిరప్ వాడకాన్ని వెంటనే నిలిపివేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత ప్రకటనలో తెలిపారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డిజిహెచ్ఎస్), తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టర్ మార్గదర్శకాల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగించడం వెంటనే ఆపాలని, సిరప్ సంబంధిత నిల్వలు జిల్లాలో అందుబాటులో లేవని, జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, ఫార్మాసిస్టులు, ఏజెన్సీలు తమ వద్ద సిరప్ నిల్వలు ఉన్నట్లయితే వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. తమిళనాడులోని కాంచీపురం జిల్లాకు చెందిన శ్రేసన్ ఫార్మా మే 2025 నెలలో తయారు చేసిన బ్యాచ్ నం.ఎస్ఆర్-13 నుండి వచ్చిన కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగించడం వలన చిన్న పిల్లలలో అనారోగ్య సమస్యలు రావడంతో ఈ మందు నిషేధించడం జరిగిందని, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో అనేక మంది పిల్లల మరణానికి కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగంతో సంబంధం ఉండటంతో ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ప్రకారం నమోదు చేసుకున్న అన్ని ఆసుపత్రులు, ఫార్మసీ కేంద్రాలు, చిన్నపిల్లల వైద్యులు, ప్రైవేట్ వైద్యుల వద్ద కోల్డ్ రిఫ్ సిరప్ లు ఉండరాదని, సిరప్ నిల్వలు కలిగి ఉన్న వారు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో టోల్ ఫ్రీ నం. 1800 599 6969 లో వివరాలు అందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రభావిత బ్యాచ్ సిరప్ నిల్వలను గుర్తించి, నిలిపివేయడానికి ఫార్మసీలు, హెూల్ సేల్ వ్యాపారులు, ఆసుపత్రులను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు తమ పరిధిలోని గ్రామాలలో ఉన్న ఫార్మసీల వద్ద ఉన్న సిరప్ ల వివరాలు తీసుకోవాలని తెలిపారు. 2 సంవత్సరాల వయస్సు లోపు గల పిల్లలకు ఎలాంటి దగ్గు మందుల వినియోగానికి వైద్యులు సూచించరాదని, తల్లిదండ్రులు పిల్లల వైద్య నిపుణుల సూచన ద్వారా మాత్రమే మందులను వినియోగించాలని, ఫార్మాసిస్టులు, డ్రగ్గిస్ట్ లు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఇల్లు ప్రతి పౌరుడి మౌలిక హక్కు

(ఆకాంక్ష న్యూస్)



మందమర్రి, అక్టోబర్ 06 : ప్రతి పౌరుడికి ఇల్లు మౌలిక హక్కు అని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె తెలిపారు. సోమవారం ప్రపంచ నివాస దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాలు పౌరుల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని, అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు కాదని, ప్రతి కుటుంబానికి ఓ మంచి ఇంటిని ఇవ్వగలగడమే నిజమైన అభివృద్ధి అని తెలిపారు. సొంతింటి సాకారం కావాలంటే హౌసింగ్ స్కీమ్స్, రుణ సబ్సిడీలు, తక్కువ ధరల ప్లాట్లు, పేదల కోసం ఉచిత గృహ నిర్మాణాలు వంటి చర్యలు ప్రభుత్వాలు తీసుకోవాలని సూచించారు. పౌరులకు నివసించేందుకు ఇంటి అవసరాన్ని తీర్చే బాధ్యత ప్రభుత్వాలదే అని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సొంత గృహం ఉండేలా చేయడం ప్రభుత్వాల కర్తవ్యమే కాకుండా నైతిక బాధ్యత అన్నారు. పౌరుల కలలను నెరవేర్చే మార్గంలో ప్రభుత్వం తొలి అడుగు వేయాలని సూచించారు.

# ఇరువర్గాల దాడిలో యువకుడు మృతి : కేసు నమోదు

(ఆకాంక్ష న్యూస్)

మెదక్, అక్టోబర్ 06 : గొడవలో ఒకరిపై దాడి చేయగా యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి నాగ్సాన్‌పల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు... నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన శేరి మహబూబ్ (35) టైర్ పంక్చర్ దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతని సోదరి సుల్తానా ఏడుపాయల వద్ద చికెన్ షాప్ నిర్వహిస్తున్నారు. సుల్తానా దుకాణం పక్కన నాగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన చాకలి విఠల్ సైతం చికెన్ షాప్ నిర్వహిస్తున్నారు. కాగా గత కొన్ని రోజులుగా విఠల్‌కు వీరితో దుకాణం గిరాకీ విషయంలో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం రాత్రి సమయంలో సుల్తానా, మహబూబ్ భార్య రేష్మా దుకాణంలో ఉండగా విఠల్, రాజమణి, యాదగిరి, మహేష్‌లు దుకాణం వద్దకు వచ్చి సుల్తానతో గొడవ పడుతున్నారు. దీంతో రేష్మా మహబూబ్‌కి ఫోన్ చేసి విషయం తెలిపింది. విషయం తెలుసు కున్న మహబూబ్ అక్కడికి చేరుకోగానే విఠల్ తన భార్య రాజమణి, కొడుకులు యాదగిరి, మహేష్‌లు మహబూబ్‌పై చేతులతో దాడి చేశారు. కింద పడేసి ఛాతిపై గుద్దుతూ తన్నారు. అడ్డుకోబోయిన వారిని సైతం కొట్టారు.

# 'సేవా' ఆధ్వర్యంలో ఉచిత వృత్తి శిక్షణా తరగతులు

(ఆకాంక్ష న్యూస్)

గోదావరిఖని టౌన్, అక్టోబర్ 06 : సామాజిక బాధ్యతలో భాగంగా ఆర్జీ-1 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పిల్లలు, సింగరేణి ప్రభావిత గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ఉచిత వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, స్పోకెన్ ఇంగ్లీష్, క్లాత్, జూట్, బంజారా బ్యాగ్స్ తయారీ వంటి విభాగాలలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపింది.

# ఆరోగ్యం



## పరగడుపున ఈ నీళ్ళను తాగితే... షుగర్ తో పాటు వంద రోగాలకు స్వస్తి!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యంగా ఉండాలి అనుకునేవారు ప్రతిరోజు మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే దినుసులను గురించి తెలుసుకొని వాటిని ఉపయోగించాలి. అలా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో మెంతులు ఒకటి. మెంతులను రాత్రి నీళ్లలో నానబెట్టి తెల్లవారుజామున తాగితే అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. మెంతులు మీ డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. బరువు పెరగకుండా నిరోధిస్తుంది. మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది. మెంతి గింజల నీటితో ఆరోగ్యం ప్రతిరోజు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మెంతి గింజలను రాత్రిపూట నానబెట్టి పరగడుపున తాగితే మీ జీవక్రియ వేగవంతం కావడమే కాకుండా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రించేలా చేస్తుంది. ప్రతిరోజు ఉదయం పరగడుపున మెంతి గింజల నీళ్లను తాగితే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థలోని ఆహార కదలికలను ప్రోత్సహించడంతోపాటు మలబద్ధకాన్ని నివారిస్తాయి. బరువును తగ్గించే మెంతి గింజల నీళ్ళు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడమే కాకుండా డయాబెటిస్ ను కంట్రోల్ లో ఉంచుతుంది. మెంతి గింజల నీరు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది .మెంతి గింజలలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి, గుండె జబ్బులను నివారించడానికి ఉపయోగపడుతుంది. మెంతి గింజల నీళ్లు మన బరువును తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఇది మనకు కడుపు నిండిన భావనను కలిగించి అధిక ఆహారం తీసుకోకుండా చేస్తుంది. మెంతి గింజల నీళ్లతో రోగ నిరోధక శక్తి మెంతి గింజల నీళ్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మెంతి గింజలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మొటిమలు లేదా మచ్చలను తగ్గించడంలో సహాయ పడతాయి. మెంతి గింజల నీళ్లు రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు, శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది నొప్పులను, వాపులను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ వంటి లక్షణాలను తగ్గించడానికి కూడా మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజల నీళ్ళతో జుట్టుకు ఆరోగ్యం మెంతి గింజలు నీళ్లు గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. మహిళలలో రుతు సమస్యలను తగ్గిస్తాయి. జుట్టు పెరుగుదలకు మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజలు ప్రోటీన్, నికోటినిక్ ఆమ్లానికి మంచి మూలం. ఇవి జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మెంతి గింజల నీళ్లు తాగడం వల్ల ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

## స్పెషల్ నెయ్యి ఉప్మా..

ఉప్మా అని పేరు చెప్తేనే చాలామంది మొఖం చాటేసుకుంటారు. ఛీ యాక్ నేను తినను అంటూ ఇంట్లో ఆ రోజు యుద్ధాలు చేస్తారు. ముఖ్యంగా సౌతిండియాలోనే చాలామంది ఇళ్లల్లో హాస్టల్స్ లో ఎక్కువగా బ్రేక్ ఫాస్ట్ లోకి ఉప్మా తయారుచేస్తుంటారు. ఉప్మాని చేసే విధానంలో చేస్తే దాని రుచి మరిదేనికీ రాదు. నెయ్యి ఉప్మా లేదా ఘీ ఉప్మా ఎప్పుడైనా తిన్నారా? రెగ్యులర్ గా అదే ఉప్మా తిని తిని ఇంట్లో బోర్ కొడితే ఈసారి నెయ్యి ఉప్మా ట్రై చేయండి టేస్ట్ అదిరిపోతుంది. నెయ్యి ఉప్మా తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

నెయ్యి ఉప్మా తయారీకి కావాల్సిన పదార్థాలు -రవ్వ -తాలింపు గింజలు -జీలకర్ర -పచ్చిమిర్చి -జీడిపప్పు -నెయ్యి -కొత్తిమీర -నీళ్లు -ఆయిల్.

-పాలు -కరివేపాకు

నెయ్యి ఉప్మా తయారీవిధానం -ముందుగా 1 కప్పు రవ్వలో అరటీస్పూన్ జీలకర్ర వేసి రవ్వ మంచి సువాసన వచ్చేంతరకు వేయించి పక్కనపెట్టుకోవాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ లో ఆయిల్ వేడిచేసి అందులో తాళింపు గింజలతో పాటు పచ్చిమిర్చి, జీడిపప్పు, కరివేపాకు వేసి ఎర్రగా వేయించాలి. -తర్వాత అందులో 3 కప్పుల నీళ్లు,1 కప్పు పాలు పోసి బాగా మరిగించాలి. -మరుగుతున్న పాల ఎసరులో ఉప్మా రవ్వని కొంచెం కొంచెంగా వేస్తూ కలుపుతూ ఉండాలి. -ఉప్మా రవ్వ ఉడుకుపట్టగానే అందులో ఉప్పు వెయ్యాలి. దింపబోయే ముందు అందులో నెయ్యి,కొత్తిమీర చల్లుకొని స్టవ్ ఆఫ్ చేసేయండి. అంతే నెయ్యి ఉప్మా రెడీ.



తెలుగు వంటలు

## సూపర్ టేస్టీ చికెన్ హండీ..



నాన్ వెజ్ లో కొన్ని చికెన్ వెరైటీలు నోట్లో ఎప్పుడెప్పుడు పడతాయ అని ఎదురుచూస్తుంటది నాలుక. అలాంటివాటిల్లో చికెన్ హండీ ఒకటి. ఇది మట్టి కుండలో తయారు చేయబస్తారు కాబట్టి దీనికి ఆ పేరు వచ్చింది. సుగంధ ద్రవ్యాలు,మసాలా దినుసుల మిశ్రమంతో తయారు చేసే చికెన్ హండీ రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకం. కుటుంబం, స్నేహితులతో కలిసి ఆస్వాదించడానికి ఫర్ఫెక్ట్ రెసిపి ఇది. చికెన్ హండీని మీ ఇంట్లోనే రెస్టారెంట్ స్టైల్ లో చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. చికెన్ హండీ తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.


చికెన్ హండీ తయారీకి కావలసిన పదార్థాలు - చికెన్ 1 కేజీ - ఉల్లిపాయలు 2

-టమోటాలు 2 -అల్లం వెల్లుల్లి పేస్ట్ 1 టేబుల్ స్పూన్ -పసుపు 1 టీ స్పూన్

-కారం 1 టీ స్పూన్ -ధనియాల పొడి 1 టీ స్పూన్ -గరం మసాలా 1/2 టీ స్పూన్ -ఉప్పు రుచికి సరిపడా -నూనె 2 టేబుల్ స్పూన్లు -కొత్తిమీర తరుగు

చికెన్ హండీ తయారీ విధానం -ముందుగా చికెన్ ను శుభ్రంగా కడిగి ముక్కలుగా కట్ చేసుకోవాలి. -తర్వాత మట్టి కుండలో లేదా ప్రెషర్ కుక్కర్ లో ఆయిల్ పోసి వేడి చేసి అందులో సన్నగా తరిగిన ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. -తర్వాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ఒక నిమిషం వేయించాలి. -తర్వాత చిన్నగా కట్ చేసిన టమోటాలు, పసుపు, కారం, ధనియాల పొడి, ఉప్పు వేసి టమోటాలు మెత్తబడే వరకు ఉడికించాలి. -తర్వాత ఇందులో చికెన్ ముక్కలు వేసి బాగా కలపాలి. చికెన్ హండీని మరింత రుచికరంగా చేయాలనుకుంటే జీడిపప్పు పేస్ట్ లేదా పెరుగును కూడా వేసుకోవచ్చు. -ఇప్పుడు ఇందులో నీరు పోసి మూత పెట్టి చికెన్ మెత్తబడే వరకు బాగా ఉడికించాలి. -తర్వాత గరం మసాలా, కొత్తిమీర తరుగు వేసి కలపాలి. అంతే చికెన్ హండీ రెడీ. -వేడి వేడిగా రోటీ లేదా అన్నంతో దీనిని తింటే చాలా బాగుంటుంది.

## డిన్నర్‌లో ఈ వేపుడు చేసుకొని తింటే, ముద్ద మిగల్చకుండా కంచం నాకేస్తారు, ఎలా చేసుకోవాలంటే?



అసలు ఈ రొయ్యల వేపుడు ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. రొయ్యల వేపుడు తయారీకి కావలసిన పదార్థాలు: రొయ్యలు: 500 గ్రాములు (శుభ్రం చేసి పెట్టుకోవాలి) ఉల్లిపాయ: 1 పెద్దది (సన్నగా తరిగినది) పచ్చిమిర్చి: 2-3 (సన్నగా తరిగినవి) అల్లం వెల్లుల్లి పేస్ట్: 1 టేబుల్ స్పూన్ కారం: 1 టీ స్పూన్ పసుపు: 1/2 టీ స్పూన్ ధనియాల పొడి: 1 టీ స్పూన్ గరం మసాలా: 1/2 టీ స్పూన్ నూనె: 3-4 టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి సరిపడా కొత్తిమీర: కొద్దిగా కరివేపాకు: కొన్ని రెమ్మలు. తయారుచేసే విధానం: రొయ్యలను శుభ్రంగా కడిగి, వాటికి కొంచెం ఉప్పు, పసుపు వేసి 15 నిమిషాలు నానబెట్టండి. తరువాత కడాయిలో నూనె వేడి చేసి, ఉల్లిపాయ, పచ్చిమిర్చి వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించండి. అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ఒక నిమిషం పాటు వేయించండి. కారం, పసుపు, ధనియాల పొడి, గరం మసాలా వేసి బాగా కలపండి. నానబెట్టిన రొయ్యలను వేసి,రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపండి. రొయ్యలు పూర్తిగా ఉడికే వరకు మీడియం మంట మీద వేయించండి.




## వందల రోగాలను నయం చేసే శక్తి ఉన్న రెసిపి ఇదే..ఎలా చేయాలంటే

మనదేశంలో జొన్నలు అంటే ఈ రోజుల్లో తెలియని వారు చాలామందే ఉంటారు గానీ ఒకప్పుడూ అందరూ వీటితో చేసిన ఫుడ్ ని తినేవాళ్లు. వీటిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. జొన్నలతో రొట్టెలు, జావ, అన్నం వంటి అనేక రకాల ఆహార పదార్థాలను తయారుచేసుకోవచ్చు. జొన్న అన్నం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అనేక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి మీ ఆహారంలో జొన్న అన్నాన్ని చేర్చుకోవడం మంచిది. మధుమేహ నియంత్రణ, బరువు కంట్రోల్ లో ఉంచడంలో, ఎముకలను బలంగా మార్చడంలో, రోగనిరోధక శక్తి పెంచడంలో, రక్తహీనత నివారణలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా అనేక రకాలుగా సహాయపడుతూ ఆరోగ్య ప్రయోజనాలను అందించే జొన్న అన్నం ఎలా తయారు చేసుకోవాలి, దీని తయారీకి కావాల్సిన పదార్థాలను ఇక్కడ చూడండి.

జొన్న అన్నం తయారీకి కావలసిన పదార్థాలు జొన్నలు: 1 కప్పు నీరు: 3 కప్పులు ఉప్పు: రుచికి సరిపడా -జొన్న అన్నం తయారీకోసం ముందుగా జొన్నలను శుభ్రంగా రెండుమూడుసార్లు కడగండి. -కడిగిన తర్వాత వాటిని కనీసం అరటంట సేపు నానబెట్టాలి. -నానిన జొన్నలను కుక్కర్ లో వేసి అందులో 3 కప్పుల నీరు, ఉప్పు వేయాలి. -కుక్కర్ మూత పెట్టి 3-4 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. -కుక్కర్ చల్లారాక మూత తీసి అన్నాన్ని బాగా కలుపుకోవాలి. -అంతే జొన్న అన్నం రెడీ. దీనిని కూరలతో లేదా పప్పుతో కలిపి తినవచ్చు. -దీనికి పచ్చి పులుసుతో గానీ లేదా టమోటా చట్నీతో గాని తింటే మంచి రుచి వస్తుంది.

# సినిమా న్యూస్

## 17 వయసులోనే అందరికీ ఇచ్చేసిందట..!



కొన్ని నెలల ముందు వరకు పెద్దగా ఎవరికీ తెలియని అనీత్ పడ్డా ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు, స్టార్‌డం ఉన్న హీరోయిన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకు కారణం ఒకే ఒక్క మూవీ.. అదే సయ్యారా. మోహిత్ సూరి దర్శకత్వంలో ఒక చిన్న బడ్జెట్ మూవీగా వచ్చిన సయ్యార సినిమా వరల్డ్ బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.570 కోట్ల వసూళ్లు రాబట్టిన విషయం తెల్సిందే. సరైన ప్రమోషన్, ఇతర భాషల్లో డబ్బింగ్, స్టార్ కాస్ట్, పీఆర్ స్టంట్స్ చేసి ఉంటే ఖచ్చితంగా సయ్యార సినిమా వెయ్యి కోట్ల మూవీగా నిలిచేది అంటూ బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉంటారు. సయ్యార సినిమాతో హీరోయిన్ అనీత్ పడ్డా మాత్రమే కాకుండా అహాన్ పాండే హీరోగా పరిచయం అయ్యాడు. అనీత్ అంతకు ముందు ఒకటి రెండు సినిమాల్లో నటించినా పెద్దగా గుర్తింపు రాలేదు. కానీ ఈ సినిమా ఆమె స్థాయిని పెంచేసింది. అనీత్ పడ్డా 17 ఏళ్ల వయసులో ఉన్నప్పటి నుంచి సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టాలని ప్రయత్నాలు చేసిందట. అందుకు గాను ఆమె చాలా మార్గాలు ఎంపిక చేసుకుంది. అందులో ఒకటి ఆన్ లైన్ ద్వారా ఆడిషన్స్‌ను పంపించి, తద్వారా ఆఫర్లు దక్కించుకోవాలని ప్రయత్నాలు చేసిందట. ఈ విషయాన్ని స్వయంగా అనీత్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఆన్ లైన్ ద్వారా తాను చేసిన ఈమెయిల్స్ ఎన్నో ఉన్నాయి. దాదాపుగా బాలీవుడ్ నిర్మాణ సంస్థలు 50 నుంచి 70 సంస్థలకు తన షో రీల్ ను షేర్ చేశాను. అంతే కాకుండా తాను ఫిల్టర్స్ పెట్టి తీసుకున్న ఫోటోలను షేర్ చేశాను. చాలా సంస్థల నుంచి కనీసం రిప్లై కూడా రాలేదు. సోషల్ మీడియాలో ఈ విధంగా ఎన్నో ప్రయత్నాలు చేసినా కూడా నాకు ఆఫర్లు రావని నిర్ణయించుకుని చివరకు ఆ ప్రయత్నాలను మానేశాను అంటూ ఇటీవల తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. కరోనా సమయంలో తాను ఎన్నో నిర్మాణ సంస్థలకు తన యొక్క ఆడిషన్స్ టేప్స్ ను పంపించాను అంటూ చెప్పుకొచ్చిన అనీత్ పడ్డా ఆ విషయాన్ని తన స్నేహితులకు, తల్లిదండ్రులకు చెప్పలేదు అంది. అంతే కాకుండా ఆన్ లైన్ లో ఉన్న కొన్ని ఫేక్ వెబ్‌సైట్స్ వల్ల తాను మోసపోయినట్లుగానూ చెప్పుకొచ్చింది. ఇప్పటికీ నా యొక్క ఆడిషన్స్ ఫోటోలు, వీడియోలు 50 నుంచి 70 నిర్మాణ సంస్థల వద్ద ఉండే ఉంటాయి అంటూ అనీత్ చెప్పుకొచ్చింది. అవకాశాల కోసం ప్రయత్నాలు ఎలా చేయాలో కూడా తెలియని వారు చాలా మంది ఆన్ లైన్ మోసాలకు గురి కావడం మనం చూస్తూ ఉంటాం. ఇప్పుడు అదే విధంగా అనీత్ పడ్డా సైతం ఆన్ లైన్ ద్వారా తాను ఆడిషన్స్ వీడియోలను పంపిన సమయంలో కాస్త ఇబ్బందులు ఎదుర్కొన్నట్లుగా చెప్పడం మీడియా సర్కిల్స్‌లో బాలీవుడ్ వర్గాల్లో చర్చనీయాంశం అయింది.


## వారసుడి కుమారుడితో బేబమ్మ కంబ్యాక్!



ముంబై బ్యూటీ కృతిశెట్టి కెరీర్ నత్తనడకన సాగుతోంది. ఏ భాషలో అవకాశం వస్తే అక్కడ పని చేయడం తప్ప! స్థిరంగా ఓ భాషలో అవకాశాలు అందుకోలేకపోతుంది. ఇప్పటికే హిందీ, తెలుగు , తమిళం అంటూ మూడు భాషల్ని టచ్ చేసింది. కానీ ఎక్కడా నిలదొక్కుకోలేకపోయింది. ఏడాదిన్నర కాలంగా కోలీవుడ్ లోనే సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఓ రెండు సినిమాలు అక్కడే చేస్తోంది. ఈ నేపథ్యంలో అమ్మడు మళ్లీ బాలీవుడ్ లో కంబ్యాక్ కి రెడీ అయింది. బాలీవుడ్ స్టార్ గోవిందా కుమారడైన యశ్వర్దన్ అహుజా హీరోగా సాజిద్ ఖాన్ ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. సౌత్ లో విజయం సాధించిన ఓ సినిమాకు రీమేక్ ఇది. బాలీవుడ్ లో ఈ చిత్రాన్ని ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ నిర్మిస్తుంది. ఇందులో హీరోయిన్ గా కృతిశెట్టి ఎంపికైనట్లు సమాచారం. పలువురు బాలీవుడ్ హీరోయిన్లను పరిశీలించినా? సాజిద్ ఖాన్ రాసిన పాత్రకు పర్ఫెక్ట్ గా కృతిశెట్టి సెట్ అవ్వడంతో టెస్ట్ షూట్ నిర్వహించి ఫైనల్చేసారట. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే రానుందని సమాచారం. కృతికి బాలీవుడ్ లో రెండవ చిత్రం. తొలుత అమ్మడి కెరీర్ బాలీవుడ్ లోనూ %-%సూపర్ 30%-% తో ప్రారంభమైన సంగతి తెలిసిందే. హృతిక్ రోషన్ కథానయాకుడిగా వికాస్ భాల్ దర్శకత్వం వహించిన సినిమా పెద్ద విజయం సాధించింది. 60 కోట్ల బడ్జెట్లోనే నిర్మించిన సినిమా 200కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఇందులో కృతిశెట్టి ఎక్స్ లెన్స్ స్టూడెంట్ పాత్రలో నటించింది. పాత్ర చిన్నది కావడంతో పెద్దగా హైలైట్ అవ్వలేదు. అటుపై రెండేళ్లకు %-%ఉప్పెన%-%లో హీరో యిన్ అవకాశం వచ్చింది. అలా టాలీవుడ్ లో అమ్మడు లాంచ్ అయింది. తొలి సినిమాతోనే ఇక్కడ కూడా బ్లాక్ బస్టర్ కొట్టింది. నటిగా మంచి ఫేమస్ అయింది. బోల్డ్ పెర్ఫార్మెన్స్ తో యువతను ఆకట్టుకుంది. కంబ్యాక్ తోకైనా క్లిక్ అవుతుందా: ఇంత ట్యాలెంటెడ్ బ్యూటీ స్టార్ హీరోయిన్ అవుతుందని అంతా ఆశించారు. కానీ అలా జరగలేదు. అన్ని ఉన్నా అదృష్టం కలిసి రాకపోవడంతో స్టార్ గా నిలదొక్కుకోలేకపోతుంది. నిరూపించుకునే అవకాశాలు వచ్చినా? వైఫల్యా లు అంతకంతకు వెనక్కి నెట్టుతున్నాయి. తెలుగు, తమిళ్ లో ఇలాగే కెరీర్ కొనసాగింది. మరి బాలీవుడ్ కంబ్యాక్ తో నైనా నిలదొక్కుకుంటుందేమో చూడాలి.



## ఫిట్‌నెస్ కోసం తపన.. జిమ్ వదిలిపెట్టని నటి!



తమన్నా భాటియా.. రెండు దశాబ్దాల కెరీర్ జర్నీలో ఏనాడూ అలసట అన్నదే దరి చేరనివ్వని స్టార్. ఫిట్నెస్ పరంగా తగ్గేదే లేదు. బరువు పెరిగిన ప్రతిసారీ తక్కువ సమయంలో తిరిగి తన రూపాన్ని టోన్డ్ డౌన్ చేస్తుంది. ఇటీవల విజయ్ వర్మతో ప్రేమలో వైఫల్యం తర్వాత కొంత బరువు పెరిగినట్టే కనిపించిన తమన్నా, ఇంతలోనే ఫుల్ స్లిమ్ గా మారిపోయి కనిపించింది. తమన్నా ఆకస్మిక మేకోవర్ నిజంగా ఆశ్చర్యపరిచింది. దీనికోసం నిరంతరం జిమ్ లో శ్రమిస్తూ అవసరమైన ఆహార నియమాలను పాటించానని చెప్పింది తమన్నా. చాలా శ్రమిస్తే, చమటోడిస్తేనే ఈ స్థాయి మేకోవర్ సాధ్యం. నిజానికి తమన్నా మునుపటి కంటే ఛామింగ్‌గా కనిపిస్తోంది. టోన్డ్ ఫిజిక్ తో మైమరిపిస్తోంది. వయసు సుమారుగా 40కి చేరువవుతున్నా తమన్నా మునుపటి కంటే చామ్ తో మెరిసిపోతోంది. ఇదంతా జిమ్ లో క్రమం తప్పకుండా చేసే కసరత్తులతోనే సాధ్యం. జిమ్‌లో డంబెల్ ఎత్తుతూ ఉన్నప్పటి కొన్ని దృశ్యాలను తమన్నా సోషల్ మీడియాల్లో షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి. 90 నిమిషాల తీవ్రమైన డ్యాన్స్ రిహార్సల్ తర్వాత కూడా మళ్లీ జిమ్ లో శ్రమించే ఈ బ్యూటీ ప్రయత్నం నిజంగా మెచ్చదగినది.

## అందాల ఎంపీ ర్యాంప్ వాక్ అదుర్స్




బాలీవుడ్ స్టార్ హీరోయిన్, ప్రస్తుత ఎంపీ కంగనా రనౌత్ చాలా కాలం తర్వాత ర్యాంప్ వాక్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఎంపీగా గెలిచిన తర్వాత కంగనా కనీసం సినిమాలను కూడా ఎక్కువ చేయడం లేదు. ఆమె సినిమాల సంఖ్య చాలా తక్కువ అయింది. అంతే కాకుండా ఆమె సినిమా కార్యక్రమాలకు హాజరు కావడం కూడా చాలా తగ్గింది. దాంతో ఆమె మెల్ల మెల్లగా ఇండస్ట్రీకి దూరం అవుతుందా అంటూ చాలామంది కామెంట్స్ చేశారు. ఈ సమయంలో ఆమె ఒక ఫ్యాషన్ షో లో పాల్గొనడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ కంగనా సొంతం అనే విషయం తెల్సిందే. ఆమె సాధారణంగానే చాలా అందంగా ఉంటుంది. అలాంటిది ఫ్యాషన్ షో లో ర్యాంప్ వాక్ చేస్తే ఖచ్చితంగా జనాలు చూపు తిప్పుకోలేరు అనడంలో సందేహం లేదు. అలాంటి ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రముఖ ఫ్యాషన్ డిజైనింగ్ సంస్థ రాబ్తా నిర్వహించిన ఫ్యాషన్ వీక్‌లో కంగనా రనౌత్ పాల్గొంది. పెళ్లి కూతురు తరహా మేకోవర్, ఔట్ ఫిట్ తో కంగనా సర్‌ప్రైజ్ చేసింది. విభిన్నమైన జ్యువెలరీ ధరించడం ద్వారా కంగనా అందరి దృష్టిని ఆకర్షించింది. ఫ్యాషన్ రంగంలో కంగనా తర్వాతే మరెవ్వరైనా అంటూ చాలా సార్లు నిరూపితం అయింది. ఇప్పుడు మరోసారి ఆమె తన సత్తా చాటింది అనడంలో సందేహం లేదు. సినిమాలకు దూరంగా ఉన్నా కూడా కంగనా ఇలాంటి ఫ్యాషన్ షో ల ద్వారా అభిమానుల ముందుకు రావడం ద్వారా అంతా హ్యాపీగా ఉన్నారు. ఇక ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కంగనా అందంకు అంతా ఫిదా అవుతున్నారు, కొందరు మాత్రం ఒక ఎంపీ అయ్యి ఉండి ఇలా ఫ్యాషన్ షో లో పాల్గొనడం ఎంత వరకు కరెక్ట్ అంటూ ప్రశ్నిస్తున్న వారు కూడా ఉన్నారు. సాంప్రదాయ దుస్తుల్లో కనిపించిన కంగనా రనౌత్ సోషల్ మీడియాలో ఎప్పుడూ సెన్సేషన్ అనడంలో సందేహం లేదు. అలాంటి కంగనా రనౌత్ ఇలా సరికొత్త అలంకరణతో ఆకట్టుకుంటోంది. కంగనా రనౌత్ కి ఫైర్ బ్రాండ్ ఇమేజ్ ఉంది. ఆమె ఎక్కువగా వివాదాలతోనే ఉంటుంది అంటారు. అలాంటి కంగనా ఈ మధ్య కాలంలో సినిమాల గురించి ఎక్కువ మాట్లాడలేదు, అంతే కాకుండా ఆమె సినిమా ఇండస్ట్రీకి చెందిన ఎవరి గురించి విమర్శలు చేయలేదు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com